సంపుటము - VI
నంబరు - 1

25, మార్చి 1997.
మంగళవారం
(శక సం. 1919
చైత్రం - 4)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయసూచిక

| | పేజి నెం. |
|---|---|
| సంతాప ప్రతిపాదన : | |
| ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు, పౌరసరఫరాల శాఖమంత్రి శ్రీ గొట్టిపాటి హనుమంతురావు మృతిపట్ల | |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము
హైదరాబాదునందు ముద్రించబడినది.
1997

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీమతి వై. సీతాదేవి |
| | : | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | : | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | : | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | : | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ ఎస్.డి. కమాలాకర్ |
| | : | శ్రీ బి.వి. శర్మ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు |
| | : | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | : | శ్రీ అహమద్ అతావుల్లా |
| | : | శ్రీమతి టి. అంజనిబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | : | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | : | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | : | శ్రీ షైకూర్ రెహమాన్ అన్సారి |
| | : | శ్రీ ఆర్. అంజయ్య |
| | : | శ్రీ సయ్యద్ అహమద్ |
| | : | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | : | శ్రీమతి వి. జయకుమారి |
| | : | శ్రీమతి ఇందిరాగాంధి |
| | : | శ్రీ పి. కాశిరాజు |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ వి. లక్ష్మీనారాయణ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

పదవ శాసనసభ

పదవ సమావేశము: ఇరవై తొమ్మిదవ రోజు

మంగళవారము, మార్చి 25, 1997

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సంతాప ప్రతిపాదన :

ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు, పౌరసరఫరాల శాఖ మంత్రి

శ్రీ గొట్టిపాటి హనుమంతురావు మృతిపట్ల

**Sri N. Chandrababu Naidu** :- Sir I beg to move :

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Gottipati Hanumantha Rao, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

**Mr. Speaker** :- Motion moved.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, గొట్టిపాటి హనుమంతురావు గారు నిన్నటి వరకూ మన అందరి ముందు పని చేస్తూ ఈనాడు మనందరి నుండి దూరమయినారు. ఆయన శాసనసభ్యుడిగా, అదే విధంగా రాష్ట్ర మంత్రిగా ఈ రాష్ట్రానికి, ప్రకాశం జిల్లాకు, తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవ చేశారు. ఆయన ప్రకాశం జిల్లాలో యద్దనపూడి గ్రామంలో 1944లో జన్మించారు. యద్దనపూడి జిల్లా పరిషత్తు హైస్కూల్‌లో ఎస్.ఎస్.ఎల్.సి. పాస్ అయినారు. ఎస్.ఎస్.ఎల్.సి. వరకే చదువుకొన్నారు. ఆయన క్వాలిఫికేషన్ ఒకసారి చూసినట్లయితే చాలావరకూ ఎనార్మస్‌గా ఉన్నాయి. సిన్సియర్‌గా, ఒక మంచి ఆర్గనైజర్‌గా మంచి పేరు తెచ్చుకొన్న వ్యక్తి. విద్యార్థి దశనుండి ఆయన ఆ గ్రామంలో మంచి ఆర్గనైజర్‌గా పేరు తెచ్చుకుని ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు. 1974 నుండి 1976 వరకూ మార్టూరు వ్యవసాయాభివృద్ధి బ్యాంక్ ఛైర్మన్‌గా పని చేస్తూ రైతులకు ఎనలేని సేవ, కృషి చేయడం జరిగింది. రైతుల సమస్యలు తెలుసుకొని, ఆ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. రైతులకు ఆధునిక పనిముట్లు ఎరువుల పంపిణీ విషయంలో, టెక్నాలజీ మార్పు విషయంలో ఎంతో కృషి చేశారు. ఎంతో మంది యూనివర్సిటీ ప్రొఫెసర్లను, ఎక్స్‌పర్ట్స్‌ని సైంటిస్ట్‌లని ఆ ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడ వాణిజ్య పంటలను ఇంకా ఎక్కువ చేయాలని కృషి సల్పారు. రైతులకు సెమినార్లు, ఇష్టాగోష్ఠులు పెట్టి ఎన్నో

కార్యక్రమాలు చేశారు. వారిలో ఎంతో ఉత్సాహాన్ని నింపారు. 1981లో సంతమాగునూరు సమితి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1983లో తెలుగుదేశం పార్టీ పెట్టినప్పుడు శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. 1984-85లో ప్రకాశం జిల్లా ప్రజాపరిషత్తు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1994లో శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. 1995 అక్టోబరు 8వ తేదీన మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా అయ్యారు. రెండున్నర దశాబ్దాల పాటు ప్రజాసేవలో, హనుమంతురావు గారు చైతన్యవంతమయిన ప్రజానాయకుడిగా పని చేశారు. నాకు బాగా జ్ఞాపకం. ఏ సబ్జక్ట్ వారికి ఇచ్చినా చాలా క్షుణ్ణంగా, దానిని ఎక్సర్‌సైజ్ చేసి ఆ డిపార్ట్‌మెంట్‌కి న్యాయం చేయడమే కాకుండా ప్రజలకు ఏ విధంగా న్యాయం చేయాలో ఆ విధంగా చేస్తూ ముందుకుపోయేవారు. సివిల్ సప్లయిస్ మినిస్టర్‌గా వచ్చినప్పుడు మొట్టమొదటగా అందరు మంత్రులు స్టడీ చేయుమన్నప్పుడు ఆయన స్టడీ చేశారు. ఈనాడు పంజాబ్‌రాష్ట్రంలో రూరల్ డెవలప్‌మెంట్ సెస్ 10 శాతం ఇస్తున్నారు. మన రాష్ట్రంలో 5 శాతం ఇస్తున్నాము. మనం కూడా 10 శాతం ఇస్తే రూ 140 కోట్లు సంవత్సరానికి అదనపు ఆదాయం వస్తుందని నా దృష్టికి తీసుకువచ్చారు. దానిపైన బిల్లు పాస్ చేశారు. ఢిల్లీకి ఏ సెమినార్‌కి వెళ్లినా ఏ మీటింగుకు వెళ్లినా అన్ని స్టడీ చేయటం దానికి అనుగునుగానే ఇంకా ఏమి చేయాలనే డిసీషన్ తీసుకోవడం జరిగేది. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు 1995 జనవరిలో ఆ బిల్లు పాస్ అయ్యింది. ఆ రోజు ఆయన చొరవ తీసుకొని బిల్లు పాస్ చేశారు కాబట్టి జరిగింది. సైక్లోన్ వచ్చినప్పుడు గట్టిగా మాట్లాడితే దాదాపు రూ. 115 కోట్లు కేంద్ర ప్రభుత్వం రూరల్ డెవలప్‌మెంట్ సెస్ క్రింద ఇచ్చారని తెలియజేస్తున్నాను. ఆ విధంగా ప్రతి సంవత్సరం రూ. 120 కోట్లు దీని మీద రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉంది. అదే విధంగా ఇటీవల వారి ఆరోగ్యం దెబ్బతిన్నది. అయినప్పటికీ, ఆనాడు వరదలు వస్తే మొట్టమొదట ఆ ప్రాంతానికి వెళ్లిన వ్యక్తిగొట్టిపాటి హనుమంతురావు గారు ట్రాక్టర్‌లో రాత్రి రెండు గంటలకు ఆ గ్రామానికి వెళ్లి తన ప్రాణాలు కూడా లెక్క చేయకుండా వెళ్లారు. పార్టీపరంగా, ప్రభుత్వపరంగా ఏ కార్యక్రమం ఉన్నా ఆ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించేవారు. అటువంటి వ్యక్తి మనందరి ముందు లేకుండా పోవడం తీరని లోటు. ఏది ఏమయినప్పటికి భగవంతుని నిర్ణయం కాదనలేము. మంచి వ్యక్తి వారు. వారి కుటుంబ సభ్యులకు మనందరి తరపున సానుభూతి తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ తమ వద్ద సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :- గొట్టిపాటి హనుమంతురావు గారి మృతి పట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానం మా పార్టీ తరుపున బలపరుస్తున్నాను. గొట్టిపాటి హనుమంతురావు గారు ఆస్తమా వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురియ మార్చ్ 5, 1997నాడు 'నిమ్స్'లో అడ్మిట్ కావడం జరిగింది. వారి ఆరోగ్యం దినదినమూ క్షీణిస్తూ వచ్చింది. గుండె, కాలేయము, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు వారి మృతికి తోడయి 22.397 శనివారం ఉ 8.00 గం.లకు మృతి చెందారు. గొట్టిపాటి హనుమంతురావు గారు 1944లో యద్దనపూడి గ్రామంలో జన్మించారు. వారు పదవ తరగతి వరకూ ఆ గ్రామంలోని చదువుకోవడం జరిగింది. 1974 నుండి 1976 వరకూ మార్టూరు వ్యవసాయాభివృద్ధి బ్యాంక్

శాసనసభ్యులు, పౌరసరఫరాల శాఖ మంత్రి
శ్రీ గొట్టిపాటి హనుమంతురావు మృతిపట్ల

ఛైర్మన్‌గా, 1981-83 సమితి ఛైర్మన్‌గా, 1983లో తొలిసారిగా మార్టూరు నియోజకవర్గం ఎమ్.ఎల్.ఏ అయినారు. 1984-85లో ప్రకాశం జిల్లా ప్రజాపరిషత్తు ఛైర్మన్‌గా, 1994లో మార్టూరు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1995లో సివిల్ సప్లయిస్ మినిస్టర్‌గా అయ్యారు. చివరి రోజుల్లో అనారోగ్యంతో ఉన్నప్పటికి అసెంబ్లీకి వచ్చి వారి డిపార్ట్‌మెంట్‌కి చెందిన ప్రశ్నలకు వారే సభ్యులకు సంతృప్తికరంగా జవాబు చెప్పారు. అది మరచిపోరాని విషయం. వారికి వృద్ధులయిన తల్లిదండ్రులు ఉన్నారు. భార్య, ఒక కుమారుడు ఉన్నారు. నాలుగైదు సంవత్సరాల క్రితం వారి కుమారుడిని హత్య చేయడం జరిగింది. హనుమంతురావుగారు పట్టుదల కలిగిన మనిషి. ఇంతకుముందు కాంగ్రెస్ పార్టీ లోనున్నాడు. ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నప్పటికీ గట్టిగా పని చేసిన వ్యక్తి. అటువంటి వ్యక్తి అనాడు మనలో లేనందుకు మనం ఎంతో బాధపడుతున్నాము. కాబట్టి వారి కుటుంబానికి సానుభూతి తెల్పుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

9.10 ఉ. శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్) :- అధ్యక్షా, పూజ్యులు శ్రీ గొట్టిపాటి హనుమంతురావు మృతి మన రాష్ట్రానికి తీరని లోటు. ఈయన మన రాష్ట్రములో ఎన్నో పదవులు నిర్వహించడం జరిగింది. ఎన్నో పదవులను అవినీతికి అతీతంగా నిర్వహించిన వ్యక్తి. పరిపాలనాదక్షుడు. నిస్వార్థపరుడు. కఠినమైన సివిల్ సప్లయిస్ శాఖను చక్కగా నిర్వహించిన వ్యక్తి ఆయన. ఈయన అకాల మృతికి మా కమ్యూనిస్ట్ పార్టీ తీవ్రమైన సంతాపము తెలియజేస్తున్నది. వారి కుటుంబానికి మా సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :- అధ్యక్షా, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి హనుమంతురావు మృతికి సంతాపం తెలియజేస్తూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా పార్టీ బలపరుస్తోంది:

రైతు కుటుంబములో పుట్టిన ఈయన చిన్నతనములోనే రాజకీయాలలోకి రావడం వచ్చిన తరువాత నీతి నిజాయితీతో పని పచేయడం, ప్రజల విశ్వాసం చూరగొనడం జరిగింది. ఆయన సమితి ప్రెసిడెంటుగా, జిల్లా పరిషత్ అధ్యక్షునిగా, శాసనసభకి రెండు పర్యాయాలు ఎన్నికై, మంత్రి పదవి స్వీకరించి సక్రమంగా నర్వర్తించారు. ఆయన మితభాషి , మృదుభాషి. చాలా తక్కువగా మాట్లాడతారు. మాట్లాడిన కొంచెము సేపు మంచిగా మాట్లాడతారు. ఈయన చాలా పట్టుదల కలిగినవ్యక్తి. ఒకసారి మాట అంటే ఆ మాట నుండి వెనుకకు పోరు. ఆయన మృతి మన రాష్ట్రానికి, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి తీరని లోటు. తెలుగుదేశం పార్టీ మంచి కార్యకర్తను కోల్పోవడం విచారకరం. ఈయన మృతికి మా పార్టీ తరుపున సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :- అధ్యక్షా, కీ.శే. గొట్టిపాటి హనుమంతురావు గార్ని 53 సంవత్సరాలకే మృత్యువు కబళించడం చాలా దురదృష్టకరమైన విషయం. ఆయన రాష్ట్ర శాసనసభకు సమాధానాలు చెప్పేప్పుడు చాలా ఆయాసముగా కనిపించేవారు. తుఫాను ప్రాంతాలలో సహాయం కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడు ఎంతో అస్వస్థతతో

ఉన్నారు. అంతేకాకుండా, దర్శి ఎన్నిక లసందర్భంగా తాను ఎన్నికల ప్రచారం ఉన్నప్పుడు ఎప్పుడూ తన ప్రక్కనే ఆక్సిజన్ సిలెండర్ పెట్టుకొని ఉండేవారు. చాలా దక్షతతో ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం చూస్తే ఆయన కార్యనిర్వహణని, కార్యదక్షతని కొనియాడవలసి ఉంది. ఆయన కుమారుడు దారుణంగా హత్య కావించబడినప్పటికి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి రాజకీయ జీవితం కొనసాగించడమే కాకుండా, మృత్యువు తనను వెంటాడుతోందని తెలిసి ఎప్పుడూ విశ్రమించకకుండా ముందుకు సాగిపోవడం ఒక రాజకీయ నాయకుడిగా, రాజకీయాలలో ఉన్న మనమందరం గుర్తించదగిన అంశం అని తెలియజేస్తున్నాను. వారి మృతిపట్ల మా పార్టీ తరుపున తీవ్రమైన సానుభూతిని తెలియజేస్తున్నది. వారి ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మిపార్వతి (పాతపట్నం) :- అధ్యక్షా, శ్రీ గొట్టిపాటి హనుమంతురావు గారి మృతి తీవ్రమైన దిగ్భ్రాంతికి గురి చేసింది. మామూలు పల్లెటూర్లో ఒక రైతు కుటుంబంలో పుట్టి అంచలంచలుగా ఉన్నతమైన పదవులు చేపట్టి, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు మరువరానివి. కొన్ని కారణాల వల్ల ఆయన కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెస్ పార్టీలో కూడా చిత్తశుద్ధితో సేవ చేయడం జరిగింది. ఇండిపెండెంట్ ఎం.ఎల్.ఏ గా ఉండి ముఖ్యమంత్రి గారి అభిమానము పొంది మంత్రి పదవి సాధించారంటే వారి పట్టుదల, సిన్‌సియారిటీకి అభినందించవచ్చు. ఏ రాజకీయనాయకుడికైనా ఉండాల్సిన ప్రత్యేకమైన లక్షణం సిన్సియారిటీ. అది శ్రీ హనుమంతురావులో ఉందని తెలియజేస్తున్నాను. చివరి వరకు మృత్యువుతో పోరాడి జబ్బుని లెక్క చేయకుండా పదవికి గౌరవం తీసుకురావాలని, సరైన న్యాయం చేయాలని పాటుపడ్డారు. ఆయన మృతి ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి తీవ్రమైన నష్టము. మా పార్టీ తరుపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. వీరి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

**Sri P. Ashok Gajapathi Raju** :- Speaker Sir, we have last a good friend with abundant common sense. With no pretensions he represented his people with utmost sincerity. Despite ill-health he worked hard for the aims and objects which were close to his heart, Sir, I also accompanied his body and saw the public response. Not many get such an overwhelming response. He was one of God's good men and responsible people's representative.

I pray to God that his soul shold rest in peace.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, మా మంత్రివర్గ సహచరుడు పెద్దలు, పూజ్యులు, శ్రీ గొట్టిపాటి హనుమంతురావు గారి మరణానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈయన మరణం రాష్ట్రానికి తీరని లోటు. క్యాబినెట్

మీటింగ్స్‌లోనూ, మిగతా ఏ చర్చలైనా జరిగిన సందర్భాలలో మాతో ఆయన ఉన్నప్పుడు ఏ మాత్రం జంకకుండ నిర్మొహమాటంగా తన అభిప్రాయం చెప్పే వ్యక్తి. ఆయన. చాలా సూక్ష్మంగా ఆలోచన చేసి తన అభిప్రాయం చాలా స్పష్టముగా చెప్పే వరకు ఎప్పుడూ కాంప్రమైజ్ కాకుండా ఉండేవారు. తనకంటూ ఒక నిర్దిష్టమైన అభిప్రాయాలు ఉన్న వ్యక్తిగా క్రిందిస్థాయి నుంచి ప్రజాజీవితంలోకి వచ్చిన వ్యక్తి ఆయన. గ్రామస్థాయిలో సామాన్యుడు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ యంత్రంగం పని చేస్తున్న తీరుపట్ల వారికి చాలా స్పష్టమైన అవగాహన ఉండేది. అనేక సందర్భాలలో వారు చాలా స్పష్టముగా చెప్పేవారు. నేను జడ్.పి. ఛైర్మన్‌గా పనిచేశాను. ఆయనా చేశారు. క్రింది స్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం ఏ విధంగా పనిచేస్తోందో మనందరకు తెలుసు కాబట్టి ఏ విషయానికైనా వచ్చినప్పుడు చెప్పదలచుకొన్నది చాలా స్పష్టముగా చెప్పాలనీ నిర్మొహమాటంగా చెప్పాలని అనేవారు. వారు ఏమైనా చెప్పాల్సివచ్చినప్పుడు దాపరికము లేకుండా స్పష్టముగా, జంకకుండా చెప్పేవారు. ఇటువంటి వ్యక్తిని మనం కోల్పోవడం మన రాష్ట్రానికి తీరని లోటుగా భావిస్తున్నాను. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్.సాంబయ్య (చిలకలూరిపేట) :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన -సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. శ్రీ హనుమంతురావుగారు ఒక ప్రత్యేకమైన వ్యక్తిత్వము కలిగిన వ్యక్తి. ఆయన బహు కొద్దిమంది రాష్ట్ర నాయకులలో ఒకరుగా పరిగణించవచ్చు. చాలా ఒడుదుడుకులను ఎదుర్కొన్నప్పటికి డివోషన్ టు డ్యూటీ అనేది ఆయనకే చెల్లుతుంది. ఆయనలో స్పష్టమైన కమాండింగ్ ఉంది. ఈ రెండు విషయాలు తక్కువ మంది రాజకీయ నాయకులలో ఉంటాయి.
9.20 ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా వారు మొదటిసారిగా సెన్సు విషయంలో రాష్ట్రానికి
ఉ. దాదాపు 120, 130 కోట్ల రూపాయల ఆదాయం సంపాదించి పెట్టారు. వారికి భాషా ప్రావీణ్యం ఇతర బాషలలో లేకపోయినా, దానిని డ్రా బ్యాక్‌గా తీసుకోకుండా ఇతరుల సహాయంతో వేరే రాష్ట్రాలలోని సివిల్ సప్లైస్ మినిస్టర్‌సతో చర్చించి, ఆయా రాష్ట్రాలలో వున్న రాయితీలను వాటిని గమనించి, తమ స్వంత విషయంలా శ్రమించి పనులను చేసేవారు. ఆయన జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఆయినా, ఎం.ఎల్.ఏగా అయినా సరే తను స్వయంగా ప్రతిదానికీ తన సమస్యలా స్పందించి పనులు చేసేవారు. ప్రతి సమస్యను తన స్వవిషయంలా భావించి శ్రమించి పరిష్కరించేవారు. ఆయన అందరితో మంచిగా వుండే వారు. యద్దనపూడి నియోజకవర్గానికి చెందినప్పటికీ, చిలకలూరిపేట స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. అందువల్ల నేను ఆయనను క్లోజ్‌గా అబ్జర్వ్ చేయడానికి అవకాశం కలిగింది. ఆయన సిన్సియారిటీకి, ఆయనకు పనియందున్న డివోషనల్ స్థితికి ఆయనను మార్గదర్శకంగా తీసుకోవాల్సి వుంది. ఆయన మృతిపట్ల చింతిస్తూ, ఆయన ఆత్మశాంతికి ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, నాకిచ్చిన అవకాశాన్ని ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శాసనసభ్యులు, పౌరసరఫరాల శాఖ మంత్రి
శ్రీ గొట్టిపాటి హనుమంతురావు మృతిపట్ల

డా. డి. శ్రీరామ్ (కందుకూరు) :- అధ్యక్షా, హనుమంతురావు గారి మరణం పట్ల ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

1978 నుంచి వారు మాకు తెలుసు. ఆనాడు ఆయన మా నాన్నగారి సహచరుడిగా సంతనూతలపాడులో రాజకీయాలలో పాల్గొనేవారు. ఆయన తాను చెప్పిన మాటపై నిలబడేవారు. డైవర్షన్స్ వుండేవి కావు. ప్రజలకు సహాయం చేయడంలో ఆయన పేరు సంపాదించుకున్నారు. అలాంటి వారు ఈనాడు చాలా తక్కువ. ఒకరి మాట ఒకరికి ఎప్పుడూ చెప్పేవారు కాదు. చెప్పిన మాట దాటేవారు కాదు. తన ఆరోగ్యం బాగులేకపోయినప్పటికీ ఆయన తన విధుల నిర్వహణలో ఎటువంటి అశ్రద్ధా చూపేవారు కాదు. తన వంతు బాధ్యతను ధరోగా నిర్వహించేవారు.

ఈ నెల 5వ తేదీన ఆయన హాస్పిటల్‌లో వుండగా మేము వారిని చూసేందుకు వెళ్లినప్పుడు ఆయన ఆరోగ్యం గురించి మేము విచారించి రావడం జరిగింది. ఆయన వద్ద నుంచి వచ్చేస్తూ వుంటే మమ్ములను పిలిచి ఆయన ప్రపంచ బ్యాంకు వర్కుకు సంబంధించి ఏమైందని అడిగారు. అంత అనారోగ్యంతో వున్నప్పటికీ ఆయన తన పనిలో ఎంతో శ్రద్ధను కనపరచేవారన్నది యిందుమూలంగా మనకు అర్థం అవుతుంది. ఆయన ప్రతి పనిని కూడా అప్ టుది మార్క్ వెళ్లి, సర్జికల్‌గా చూసి చేసేవారు. జిల్లా మీటింగులలో కూడా ధరోగా వారు పూర్తి స్థాయి చర్చలు చేసేవారు. నిజంగా వారు లేని లోటు మా జిల్లాకు తీరని లోటు. జిల్లా స్థాయిలో కూడా వారు ఆ విధంగానే పని చేశారు. వారికి కావలసిన సమాచారాన్ని ధరోగా ఆయన చెక్‌చేసి, పూర్తిగా డిస్కస్ చేసి పనులు పూర్తి చేసేవారు. మాకు సైక్లోన్ సంభవించినప్పుడు ఆయన అధికారులు వెళ్లలేని ప్రాంతాలకు కూడా తాను స్వయంగా వెళ్లి బాధితులను పరామర్శించారు. వారికి అవసరమైన చర్యలు చేపట్టారు. అన్ని విషయాలను దగ్గరుండి చూసుకున్నారు. ఆనాడాయన తన అనారోగ్య పరిస్థితులను కూడా లెక్కించలేదు. కందుకూరులో ఆయన ఏడురోజుల పాటు వుండి రిలీఫ్ పనులను చక్కబెట్టారు. ఆయన వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారి సహాయం పూర్తిస్థాయిలో మా ప్రాంతాలలో నిర్వహించబడింది. అందుకు మేము వారికి ఎంతో కృతజ్ఞులం. ఆయన పట్ల మేము నిర్వహించలేని బాధ్యత, భారం కలిగి వున్నాము. వారి మరణం పట్ల అత్యంత బాధను వ్యక్తంచేస్తూ వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. వెంకటరెడ్డి (మార్కాపూర్) :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. శ్రీ గొట్టిపాటి హనుమంతురావు గారు నీతినిజాయితీలు కలిగిన వారు, మంచి మానవతలు కలిగిన రాజకీయవాది. రాజకీయాలలో జంకూ బొంకూ లేకుండా మా అందరికీ తగు సూచనలు, ఆదేశాలు యిచ్చే వక్తి. మాటపై నిలబడే వ్యక్తి. అందిరినీ సంఘటితం పరచి పనులను సానుకూలపరచే వ్యక్తి. ఒక రైతు కుటుంబం నుంచి

పైకి వచ్చిన వ్యక్తి. గ్రామ, జిల్లాస్థాయిల నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగిన రాజకీయ వ్యక్తి ఆయన. అంచెలంచెలుగా పైకి ఎదిగిన వ్యక్తి. ఆయన, ఆయన తన అనుభవాలను మాకు తెలియపరస్తూ, మమ్ములను అనుభవజ్ఞులను చేయడంలో సహాయసహకారాలను అందించిన వ్యక్తి. ఆయన రాజకీయ దురందరుడు దక్షుడు ఆయన మా జిల్లాకు అత్యంత సేవ చేసారు. ఆయన 1974నుండి రాజకీయ ప్రవేశం చేశారు. సంతనూతలపాడు ప్రెసిడెంటుగాను, 1983-85లో జిల్లా పరిషత్ ఛైర్మన్‌గాను, 1985లో ఎం.ఎల్.ఏగానూ ఆయన తన రాజకీయ రంగంలో పనిచేశారు. అయితే ఒక సంఘటనలో ఆయన 1985లో ఎం.ఎల్.ఏగా రాజీనామా చేయడం జరిగింది. కాంగ్రెసులో చేరి కొన్ని రోజులు పనిచేశారు. 1994లో ఆయన తిరిగి ఎం.ఎల్.ఏ. అయ్యారు. ఆయన టి.డి.పి.లో మంత్రి పదవిని అధిష్ఠించారు. ఆయన ఎంత అనారోగ్యంగా వున్నప్పటికీ తన పనులను సక్రమంగా నిర్వహించేవారు. ఎప్పుడూ తన పనులలో అలసత్వం చూపలేదు. తుఫాను సందర్భంగా కూడా ఆయన తన వంతు బాధ్యతను సక్రమంగా నెరవేర్చారు. ఆయన 15 రోజులు మృత్యువుతో పోరాడి మొన్న 22.3.1997న పరమపదించారు. ఆయన లేని లోటున తీర్చడానికి మన ముఖ్యమంత్రి గారు వున్నారు.

వారి మృతిపట్ల చింతిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.సి.హెచ్. గరటయ్య (అద్దంకి) :- అధ్యక్షా, గొట్టిపాటి హనుమంతురావు గారి మరణం పట్ల ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ఆయన 1974లో రాజకీయరంగ ప్రవేశం చేశారు. నేను కూడా అదే సమయంలో రాజకీయాలలోకి రావడం జరిగింది. అందువల్ల మేము ఇద్దరం ఎంతో సన్నిహితంగా
9.30 వుండేవారము. 1974లో భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులుగా ఉన్నప్పుడు
ఉ॥ నూటికి నూరు శాతం లోన్సు వసూలు చేశారు. తిరిగి రైతులకు అప్పులు ఇచ్చి ఆ ప్రాంతంలో ఎంతో అధ్వాన్నంగా వున్న ఆ బ్యాంకును అభివృద్ధి చేసి రైతులందరికి ప్రీతిపాత్రుడు అయ్యారు. తరువాత 1981లో ఆయన సంతమాగులూరు ప్రెసిడెంటుగా నేను కొర్సిపాడు సమితి ప్రెసిడెంటుగా ఇద్దరం ఒకేసారి ఎన్నిక కావడం జరిగింది. జిల్లా పరిషత్తు సమావేశాల్లో కానీయండి ఇతర కార్యక్రమాల్లో కానీయండి అందరం కలసిమెలసి పనిచేసుకోవడం జరిగింది. ఏ మాత్రం అపవాదు వచ్చినా వెంటనే ఆ పదవిని తెగించేటటువంటి లక్షణం హనుమంతురావుగారిది. ఈయన సమితి అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఆయనపై, పోటీ చేసిన వ్యక్తి కావూరు వెంకటేశ్వరు హత్య కావింపబడ్డారు. ఈయనకు ఏ విధమైన సంబంధం లేకపోయినా కూడా ఈయన చేయించాడని అన్నందుకు నేను రాజకీయాలలో హింసను ప్రేరేపించేవాడిని కాదు, ఆ పదవీ నాకు రావడం ఇష్టంలేదని ఆ పదవి నాకు అవసరం లేదని చెప్పి అప్పటికప్పుడు ఆ పదవికి రాజీనామా చేయడం జరిగింది. ఆయన ఏ చిన్న అపవాదు వచ్చినా నాకు ఈ పదవి అవసరం లేదని తెగించేటటువంటి గొప్ప స్వభావం గల వ్యక్తి హనుమంతురావు. 1983లో ఇద్దరం శాసనసభకు ఎన్నిక కావడం

జరిగింది. వారు ప్రకాశం జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా ఆ జిల్లాకు చేసినటువంటి సేవలు ఎప్పుడు మరువలేనటువంటి విషయం. ఎప్పుడూ కూడా పదవిని అంటిపెట్టుకొనే అలవాటు లేదు. మంత్రి పదవి కూడా ఏ చిన్న అపవాదు వచ్చినా వదిలి పెట్టే మనస్తత్వం అని మేము అప్పుడప్పుడు అనుకొనే వాళ్లం. హనుమంతురావు గారి మరణం రాష్ట్రానికే కాదు, పార్టీకి, వ్యక్తిగతంగా నాకు తీరని నష్టం అని మనవి చేస్తున్నాను. వారు రాజకీయాల్లోకి వచ్చిన తరువాత ఆయన ఆరోగ్యంతోపాటు కొడుకును కూడా పోగొట్టుకున్నారు. కొడుకును మర్డరు చేయించినప్పటికీ తాను హింసను ప్రేరేపించేవాడను కాను, చట్టం శిక్షిస్తుందని చెప్పుతూ వుండేవారు. ఆయన ఫాలోయర్సు చెప్పినా కూడా అవి అన్నీ ప్రక్కన పెట్టి దేముడే వున్నాడు. చట్టం వుంది అని చెబుతూ వుండేవారు. అవినీతికి తావులేకుండా పనిచేసిన గొప్ప వ్యక్తి. అలాంటి మిత్రుడు లేకపోవడం నాకు చాలా బాధగా వుంది. వారి కుటుంబానికి సంతాపం తెలుపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

★ శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు) :- అధ్యక్షా, మిత్రులు కీర్తిశేషులు గొట్టిపాటి హనుమంతురావు గారి మరణం మా జిల్లాకు తీరని లోటుని నేను అనుకొంటున్నాను. వారితో పాటు నాకు సన్నిహిత సంబంధాలు వున్నాయి. 1974లో మార్టూరు ఏరియా గుంటూరు జిల్లాలో ఉండేది. భూమి తనఖా బ్యాంకును సెపరేటుగా ఏర్పాటు చేసి అప్పుడు ఎం.ఎల్.ఏ బొబ్బాల సత్యనారాయణ వీరిని ఆ బ్యాంకుకి ప్రెసిడెంటుగా నామినేట్ చేయడం జరిగింది. వీరు రైతుల పట్ల చాలా ప్రేమగల మనిషి. నిర్మొహమాటంగా చెప్పగలిగిన మనిషి, స్వతంత్రంగా ఆలోచన చేసే మనిషి. 1977లో లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పుడు జాగర్లమూడి చంద్రమౌళి పోటీ చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ తరుపున అంకినీడు ప్రసాదు పోటీచేసినప్పుడు ఆయన మార్టురు నియోజకవర్గం అంతా తిరిగి కష్టపడి కాంగ్రెస్ పార్టీ తరుపున పనిచేసిన వ్యక్తి. 1981లో నేను పంచాయితి అధ్యక్షునిగా జిల్లాలోనే మంచి మెజారిటీతో గెలిచాను. అదే విధంగా గరటయ్య గారు, వెంగయ్య గారు, హనుమంతురావు గారు, అందరం కూడా సమితి అధ్యక్షులుగా గెలిచిన వారమే అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. తరువాత ఎం.ఎల్.సి ఎన్నికలప్పుడు నారాయణస్వామి కాంగ్రెస్, ఎస్.ఎమ్.గౌస్ పక్షాన పోటీచేసినప్పుడు శ్రీ గరటయ్య గారు, శ్రీ తిరుపతి నాయుడుగారు, శ్రీ హనుమంతురావుగారు అందరం కూడా కలసి నారాయణస్వామి మీద ప్రేమతోటి వారి గెలుపునకు కృషి చేయడం జరిగింది. వారు కొడుకును కూడా పోగొట్టుకున్నారు. 5,6 మాసాల క్రితం తమ్ముడిని కూడా పోగొట్టుకున్నారు. సిగరెట్లు త్రాగవద్దు అని చెప్పినప్పుడు నీకు తెలియదు నాకు ఆఖరుకు మిగిలినది ఇది ఒక్కటే అని కళ్లల్లో నీరు పెట్టుకొని చెప్పి మరల రెండవసారి ఆ మాట అనవద్దు అని చెప్పి 20 రోజుల క్రితం అసెంబ్లీలో నేను కలిసినపుడు చెప్పడం జరిగింది. రాష్ట్రానికి రూరల్ డెవలప్‌మెంటు సెస్‌ను కేంద్రము నుండి తీసుకొచ్చారని చంద్రబాబు నాయుడుగారు చెప్పారు. ఆయన ఏ పార్టీలో ఉన్నా లాయల్ టుది పార్టీ లాయల్ టుది లీడర్. ఎవరు ఏమి చెప్పినాకూడా చంద్రబాబు నాయుడు గారు మీద భక్తితో విశ్వాసంతో పనిచేసిన వ్యక్తి. 1994లో కాంగ్రెస్ పార్టీ టికెట్టు ఇవ్వకపోతే బాధతో శ్రీ ఎన్.టి. రామారావు

దగ్గరకు వెళ్లి అడిగితే ఆయన టిక్కెట్లు ఇవ్వడం జరిగింది. పబ్లిక్ ఇష్యూలో కాంప్రమైజ్ అయ్యేవారు కాదు, కన్విక్షన్ వున్న మనిషి. ఇండిపెండెంటు ఔట్‌లుక్ ఉన్న మనిషి. ఆయన మరణం రాష్ట్రానికే తీరని లోటు. చాలా మంచి ఆయన కాంగ్రెస్ పార్టీ వాళ్లకే పనిచేశారు తెలుగుదేశం పార్టీ వాళ్లకి సహాయం చేయడం లేదని సందర్భాలలో నారా చంద్రబాబు నాయుడు గారికి కొంతమంది ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. నేను మంత్రిగా ఉన్నప్పుడు ఈ పని చేసిపెట్టమని నన్ను ఆయన అడగలేదు. నేను కూడా ఆయనను నా సొంత పనిచేసి పెట్టమని ఎప్పుడూ అడగలేదు. అటువంటి పద్ధతిలో చంద్రబాబు నాయుడు మెప్పు పొందాలని చెప్పి ఆయన కాంగ్రెస్ వాళ్లకు చేస్తున్నారు తెలుగుదేశం వాళ్లకు చేయడం లేదనే మాట శుద్ధ అబద్ధం. వారి కుటుంబానికి సానుభూతి చూపించి వారికి ఉన్నటువంటి గౌరవాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

★ శ్రీ కె.సుబ్బరాజు (విజయవాడ) : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ గొట్టిపాటి హనుమంతురావు గారు అతి చిన్న వయస్సు 53 సంవత్సరాల వయస్సులోనే చనిపోవడం దురదృష్టకరం. భూమి తనఖా బ్యాంకు ప్రెసిడెంట్‌గా, జిల్లా పరిషత్తు అధ్యక్షునిగా, మంత్రిగా రాష్ట్రానికి ఎనలేనటువంటి సేవలు అందించారు. వారు కృష్ణా జిల్లాకు ఇన్‌ఛార్జిమంత్రిగా కొద్ది కాలం ఉన్నారు. వారికి ఉన్నటువంటి అపారమైన అనుభవం మాకు స్పష్టంగా అర్థం అవుతుంది. రెవ్యూ సమావేశాల సందర్భంగా రోడ్ల నిర్మాణంలో కాని ఇరిగేషన్ పని ఇతరత్రా పని పద్ధతుల్లో అధికారులను నిలదీసి వారిచేత పని చేయించినటువంటి సమర్థవంతమైన వ్యక్తి. తుఫాను సంభవించినప్పుడు వారి జిల్లాల్లో ప్రమాదమైన స్థలాన్ని మొదటిసారిగా వారు చేరుకోగలిగారు. మా పార్టీ తరఫున 2,3 రోజుల్లోనే నాతో సహా ఆ ప్రాంతానికి ఒక ప్రతినిధి వర్గం వెళ్లడం జరిగింది. రహదారి లేనటువంటి ఊళ్లల్లో రేయింబవళ్లు వుండి రహదారి ఏర్పాటు చేసి మొట్టమొదటి సారిగా మోపాడు తదితర ప్రాంతాలకు వెళ్లి ధైర్య సాహసాలు, విశ్వాసం కలిగించినటువంటి వ్యక్తి. వారు
9.40 చేసినటువంటి సేవలు ఎన్నో ఉన్నాయి. అటువంటి మంచి పరిపాలనాదక్షుడు
ఉ॥ చిన్న వయసులోనే మరణించటం చాలా విచారకరమైన విషయం. మా పార్టీ తరుపున వారి యొక్క కుటుంబ సభ్యులకు, తెలుగుదేశం పార్టీకి సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తూ శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. వెంచయ్య (సంతనూతలపాడు) :- అధ్యక్షా, గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. కీర్తిశేషులు హనుమంతురావుగారితో 4,5 సంవత్సరములుగా పరిచయం ఉంది. వారిలో నేను గమనించింది. అందరూ చెప్పినట్లుగా చాలా నిర్మొహమాటి. రైతు కుటుంబంలో పుట్టి వ్యవసాయానికి కావలసిన నీటిపారుదల మొదలైన విషయాలలో ఒక ఇంజనీర్‌కు లేనటువంటి నాలెడ్జ్ వీరికి ఉంది. ఆయన చెప్పే సలహాలు, సూచనలు చక్కగా పాటించినట్లయితే ప్రజలకు అవి ఎంతగానో తోడ్పడతాయి. కొన్ని అనుభవంలో కూడా ఉన్నాయి. గరటయ్యగారు

చెప్పినట్లు ఏ విషయములోనైనా చిన్న తేడా వచ్చినట్లయితే అది ఎంత పెద్ద పనైనా దానిని వదిలేస్తారు. మంచి స్వభావం కలవారు. చాలా కాలం నుండి వివిధ పదవులలో, పరిపాలనలో పాలుపంచుకున్నారు. ఎక్కడైనా సరే అవినీతిపరుడనే మాట ఆయన వద్దకు రాలేదు. అటువంటి పేరు ఎక్కడా రాలేదని మనము గమనించాలి. మిత్రపక్షంగా మేము చాలాసార్లు కలిసి అనేక విషయాలు చెప్పాము. జనవరిలో రాష్ట్ర వ్యవసాయ కార్యకర్తల రాజకీయ పాఠశాల పెట్టి వారిని కళాశాలను ప్రారంభించమని కోరితే, తప్పకుండా ప్రారంభిస్తానని అడిగిన వెంటనే అంగీకరించారు. దానిని ప్రారంభిస్తూ కష్టజీవులైన వారంతా చిత్తశుద్ధితో కార్యకర్తలుగా వచ్చారని, శాస్త్రీయమైన అనేక పాఠ్యాంశాలను నేర్చుకోవడం అవసరమని అంటూ ఆర్థికంగా రైతులు వారికిచ్చే రూ. 4లు అదనమని అనుకొంటున్నారన్నారు. నష్టం ఎట్లా వస్తుందో వారికి తెలియటం లేదని, నష్టం పనిచేసే వారి వల్లనే రైతాంగానికి వస్తుందని అనుకుంటున్నారని, అది సరైనది కాదని చెబుతూ ఏమైనా సరే ఈ రోజుకు అభివృద్ధిని చూస్తేంటే చాలా చక్కగా తయారువుతున్నారని చెప్పి ఉపన్యాసం చేసారు. మా కార్యకర్తలందరినీ చాలా ఆనందపరిచారు. మా జిల్లాకు వారు లేని లోటు చాలా ఉంది. రాజకీయాలలో ఒకనిజాయితీపరుడిని పోగొట్టుకున్నామని నేను ఫీలవుతున్నాను. వారు ఎంతో కాలంగా మనకు సేవ చేశారు. నిస్వార్థంగా పనిచేశారు. వారికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియపరుస్తున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి) :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు గొట్టిపాటి హనుమంతురావు మృతి పట్ల ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. వారు ఏ రంగంలో పనిచేసినా, సహకార వ్యవస్థగాని, పంచాయితీరాజ్ వ్యవస్థగాని, శాసనసభ్యునిగా గాని, మంత్రిగా గాని సంపూర్ణమైన అవగాహనతో లోతుగా పరిశీలించి ఆ వ్యవస్థకు, పదవికి న్యాయం చేసేవారు. ఈ విషయంను ఇంతకు ముందు మాట్లాడిన పెద్దలు స్పష్టం చేశారు. ప్రత్యేకంగా రూరల్ డెవలప్‌మెంట్ సెస్ క్రింద మన రాష్ట్రానికి చాలా ఏళ్ళగా జరుగుతున్న అసౌకర్యంగాని, నష్టం గాని ఆయన మంత్రి పదవి అలంకరించిన తరువాతనే బాగా లోతుగా పరిశీలించి రాష్ట్రానికి ఎక్కువ డబ్బు అనుభవంలోకి వచ్చేట్లుగా చేసిన విషయం గుర్తు చేసుకోవాలి. సహకారరంగంలో పనిచేసినప్పుడు నూటికి నూరు శాతం ఋణాలను వసూలు చేసి తిరిగి పెద్ద ఎత్తున ప్రజలకు ఋణాలను ఇచ్చి వారి అభివృద్ధికి పాటుపడ్డారు. ఏ పదవిని అలంకరించినా దీక్షతో, క్రమశిక్షణతో పనిచేసి ఆ పదవులకు వన్నె తెచ్చిన విషయం మనం మరువరాదు. ఆయన అనారోగ్యంతో వున్నప్పుడు శాసనసభకు వస్తే మీ హెల్త్ బాగోలేదు, మీ బిజినెస్ కూడా లేదు కదా, విశ్రాంతి తీసుకోండని అంటే హౌస్‌లో ఉన్న బిజినెస్ అందరి బిజినెస్ అని, అందరూ పాలుపంచుకోవాలని అనేవారు. శాసనసభ పట్ల అపారమైన గౌరవం. అనారోగ్యం సైతం లెక్క చేయకుండా ఆ లాబీస్‌కు పిలిపించుకొని యంగ్‌స్టర్స్ అందరినీ కూడా ఎంతగానో ఎంకరేజ్ చేసేవారు. అధికారంలో వున్నప్పటికీ మీరు కూడా ప్రశ్నలు అడగవలసినదే అని మాలాంటి యంగ్‌స్టర్స్ అందరిని బాగా ఎంకరేజ్ చేశారు. ఆయన మృతి రాష్ట్రానికి తీరని లోటు. ప్రకాశం జిల్లాకు వారు ఎంతో సేవ చేశారు.

శాసనసభ్యులు, పౌరసరఫరాల శాఖ మంత్రి
శ్రీ గొట్టిపాటి హనుమంతురావు మృతిపట్ల

వారి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ వి. ఎల్లమందరావు (వినుకొండ) :- అధ్యక్షా, గొట్టిపాటి హనుమంతురావు గారి మృతిపట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని బలపరుస్తున్నాను. వారు ఎన్నో పదవులు అలంకరించారు. సమితి అధ్యక్షులుగా, బ్యాంక్ ఛైర్మన్‌గా, జడ్.పి. ఛైర్మన్‌గా, ఎమ్.ఎల్.ఏగా, మంత్రిగా ఎన్నో పదవులను అలంకరించినప్పటికీ ఏ పదవి అలంకరించినా ఆ పదవికి వన్నె తెచ్చారని నేను భావిస్తున్నాను. వారి కాన్‌సిట్యుయెన్సీలోనే నా గ్రామం ఉంది. వారితోటి నాకు 1983 నుండి సన్నిహిత సంబంధం ఉంది. 1983లో జరిగిన ఎలక్షన్స్‌లో వారి కోసం టి.డి.పి. పార్టీ తరుపున నేను కూడా చిత్త శుద్ధితో పనిచేశాను. మార్టూరు ప్రాంతానికి జీవనాడివంటివారు. లక్షలాది మంది ప్రకాశం జిల్లా ప్రజల యొక్క హృదయ స్పందన గొట్టిపాటి. ఈ రోజు వారి మరణంతో ప్రకాశం జిల్లా మూగపోయింది. వారు బీదప్రజల అభ్యున్నతి కోసం , పేద రైతుల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి. 25 సంవత్సరాల పాటు ఏనాడూ కూడా ఆరోపణలు లేని వ్యక్తిగా, ఒక సమున్నత వ్యక్తిత్వం కల వ్యక్తిగా, నిబద్ధత గల రాజకీయవేత్తగా ఉన్నారు. వారి మృతితో మార్టూరు కాన్‌స్టిట్యుయేన్సీయే కాదు, యావత్ రాష్ట్రం కూడా ఒకమంచి నిబద్ధత గల నాయకుణ్ణి కోల్పోయింది. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు :- అధ్యక్షా, నిన్న మొన్నటి వరకు మంత్రివర్యులుగా మన ప్రక్కనే ఉన్నటువంటి గొట్టిపాటి హనుమంతురావు గారు మరణించారనేది జీర్ణించుకోలేని సత్యం. 53 సంవత్సరముల వారి జీవితంలో గ్రామస్థాయిలో, సమితి స్థాయితో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో అనేక పదవులను అలంకరించారు. ఎక్కడ ఏ పదవులను నిర్వహించినప్పటికీ వారి యొక్క పరిపాలనాదక్షతను ఆ ప్రాంత ప్రజలు ఎప్పటికీ చెప్పుకుంటూనే ఉంటారు. ఏ పదవిలో ఉన్నప్పటికీ పదవి కోసం వారు తన సిద్ధాంతాన్ని, ఆత్మగౌరవాన్ని ఎక్కడా కూడా వదులుకోలేదు. పదవుల కోసం ఎప్పుడూ ఆయన వెంపర్లాడలేదు, పదవులే ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి. వారు లేని లోటు వారి కుటుంబానికే కాదు రాష్ట్రానికే తీర్చలేనటువంటిది, నాకు వ్యక్తిగతంగా పూడ్చలేని నష్టం అని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంగా రెండు విషయాలు చెప్పదలుచుకున్నాను. వారు మంత్రివర్యులుగా కేబినెట్ సమావేశాలకు గాని, మరేదైనా ఇతర సమావేశాలకు గాని వచ్చిన సందర్భంలో నేను కలిస్తే డాక్టర్‌గారని నన్ను పిలవటం జరుగుతుండేది. ఆయనకు ఆయాసం ఎక్కువగా ఉండేది. ఇంజక్షన్, సిరంజ్ ఇచ్చి నన్ను ఇంజక్షన్ చేయమని అడిగేవారు. అంత ఆయాసంగా ఉంటే మీరు సమావేశానికి రావలసిన అవసరం ఏమటని అంటే ఒక బాధ్యతను నిర్వహించేటప్పుడు మనం చేయవలసిన కర్తవ్యాన్ని తప్పకుండా నిర్వర్తించాలని ఆయన్న

9.50 అనటం ఇప్పటికీ కూడా నాకు గుర్తుండే విషయం. అదే విధంగా ఆయన మంత్రిగా
ఉ॥ ఉన్నప్పుడు ఎంతో ఆయాసపడుతూనే మాట్లాడేటప్పుడు గౌరవసభ్యులు నిదానంగా, క్లుప్తంగా చెప్పండి అని అన్నా కూడా వివరాలన్నీ ఆయాసపడుతూనే చెప్పడం ఆయనకు పదవిపట్ల గల అంకితభావాన్ని తెలియజేస్తుంది. సిగరెట్ పెట్టెల మీద చట్టబద్ధమైన హెచ్చరిక ఉంటుంది. పొగత్రాగడం ఆరోగ్యానికి హానికరమని, వారి విషయంలో ఇది వాస్తవం. క్షీణించిన వారి ఆరోగ్యానికి ఈ సిగరెట్ త్రాగడమనేది వారి ఆరోగ్యానికి ఒక గొడ్డలిపెట్టుగా పరిణమించింది. ఎంత మంది ఎన్ని రకాలుగా చెప్పినా వారు సిగరెట్ త్రాగడం మానలేకపోయారు. అది వారి ఆరోగ్యాన్ని మరింత క్షీణింపచేసింది. వారు లేని లోటు రాజకీయాల్లో పూడ్చలేనిది. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, శోకతప్తులైన వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్) :- అధ్యక్షా, గౌరవముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సానుభూతి తీర్మానాన్ని మా పార్టీ తరుపున బలపరుస్తూ, పెద్దలు స్వర్గీయ గొట్టిపాటి హనుమంతురావు గారి మృతిపట్ల సానుభూతిని తెలియజేస్తున్నాను. వారు మంచి పరిపాలనాదక్షులు, కఠినమైన సివిల్ సప్లయిస్ శాఖను సమర్థవంతంగా నిర్వహించారు. నగరంలో కిరోసిన్ సరఫరా విషయంలో సభ్యులు ఆందోళన వ్యక్తం చేసినప్పుడు, ఆయన సభలో వెంటనే స్పందించి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, నగర ప్రజలకు నెలకు 20 లీటర్లకు పైగా కిరోసిన్‌ను సరఫరా చేయించడంలో ఎంతో సాహసాన్ని చూపించడం జరిగింది. ఇతర పట్టణ ప్రాంతాల్లో కూడా కిరోసిన్ సరఫరా విషయంలో ఆయన చూపించిన చొరవ అభినందనీయం. వారు గ్రామస్థాయి పరిపాలన నుంచి రాష్ట్రస్థాయిలో ఒక మంత్రిగా ఎదగడం వారి పరిపాలనా దక్షతకు ఒక గీటురాయి. వారు సివిల్ సప్లయిస్ మినిస్టరుగా అవినీతిని నిర్మూలించడంలో ఎంతో ప్రయత్నం చేశారు. అలాగే పేద ప్రజలకు కొత్తగా 40, 50 లక్షల కార్డులను ఇవ్వడానికి ప్రయత్నం చేశారు. వారు మాట మీద నిలబడే వ్యక్తి. వారికి విశ్వాసం ఉన్న పద్ధతిలోనే మాట్లాడేవారు. మాకు వారితో మూడు, నాలుగు సంవత్సరాల నుండి పరిచయం ఉంది. ఏది ఏమయినా మన రాష్ట్రం ఒక మంచి పరిపాలనదక్షుడిని కోల్పోయింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యసాహసాలు కలగాలని కోరుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్) :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ, కీ.శే. గొట్టిపాటి హనుమంతురావు గారు 1994 నుంచి ఈ సభలో ఉన్నప్పటికీ వారికి 53 సంవత్సరముల వయస్సు అంటే నమ్మలేకపోయాము. వారికున్న ఆస్తమా వల్ల గాని, వారిక భారీ కాయం వల్ల కాని వారి వయస్సు 60, 65 సంవత్సరాలు ఉండవచ్చునని అనుకునేవాణ్ణి, మొన్న ఆయన హాస్పిటల్‌లో అడ్మిట్ అయినప్పుడు తెలిసింది ఆయన వయసు 53 సంవత్సరాలని, వారికి కరప్షన్ విషయంలో స్పష్టమైన అవగాహన ఉంది. డబ్బు సంపాదించాలంటే ఒక్క

రాజకీయాలే కాదు, ఎన్నో మార్గాలున్నాయని, రాజకీయాల్లో నైతిక విలువల కలిగి వుండాలని చెప్పేవారు. వారితో మాట్లాడుతున్నప్పుడు గ్రామీణ ప్రాంతాల గురించి, లోకల్ బాడీల గురించి చాలా వివరంగా అనేక విషయాలు చెప్పేవారు. వారి మరణం రాష్ట్రానికి, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి తీరని లోటని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి నా ప్రగాఢసానుభూతిని తెలుపుతూ, ఈ తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి) :- అధ్యక్షా, గొట్టిపాటి హనుమంతురావు గారి మృతికి గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. వారు ఈనాడు మన మధ్య లేకపోవడం చాల దురదృష్టకరం. చాల చిన్న వయస్సు. చాల మంచి వ్యక్తి, మానవతా వాది, ఆయన భూమి తనఖా బ్యాంకు ఛైర్మన్‌గా, సమితి ప్రెసిడెంట్‌గా, జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, శాసనసభ్యుడుగా, మినిస్టర్‌గా అనేక పదవులు చేపట్టారు. ఆయన నీతి, నిజాయితీలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయన అవకాశవాదిగా కాకుండా కొన్ని ప్రత్యేక పరిస్థితులలో పార్టీలను మార్చవలసి వచ్చింది. ఏ పార్టీలో ఉన్నా తన విధులను సక్రమంగా నిర్వర్తించి, చాలా చిత్తశుద్ధితో వ్యవహరించి, ఆ పార్టీ యొక్క విశ్వాసాన్ని పార్టీ నాయకుల అభినందనలను పొంది రాజకీయాల్లో చక్కటి వ్యక్తిగా మనగలిగారు. ఆయన ఒక రైస్‌మిల్లర్‌గా ఉంటూ, పౌరసరఫరల శాఖ మంత్రిగా పనిచేయడం ఒక గొప్ప విషయం. పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఒక్క ఆరోపణ కూడా లేకుండా నిర్వహించగలిగారు. ఎన్నాళ్లు నిర్వహించారనేది ముఖ్యం కాదు. దానిని ఏ రకంగా నిర్వహించారనే దానికి ఆయన ఒక మంచి ఉదాహరణ. ఇటువంటి మంచి వ్యక్తులను గురించి మాట్లాడుకునేటప్పుడు వారి ఆదర్శాలను ఎంతో కొంత మన జీవితాలలో కూడా హత్తుకునేటట్లు ప్రయత్నం చేస్తే, వారికి మనము అందించే సానుభూతికి సహాయంగా ఉంటుందని నమ్ముతున్నాను. శ్రీ గాదె వెంకటరెడ్డి గారు చెప్పినట్లుగా నేను కూడా వారికి సిగరెట్ విషయంలో చెప్పడం జరిగింది. నేను ప్రకాశం జిల్లా ఇన్‌చార్జీ మినిస్టర్‌గా ఉన్నప్పటి నుంచి పరోక్షంగా ఆయన నాకు తెలుసు. ఆయన గురించి ప్రత్యక్షంగా తెలిసిన తర్వాత ఆయనతో నాకు సాన్నిహిత్యం ఏర్పడింది. నాతో చాల తక్కువగా మాట్లాడేవారు. నానుంచి అందరి కంటే ఎక్కువ గౌరవాన్ని పొందేవారు. ఎంతో చక్కటి వ్యక్తి, మొన్న ఆయన మినిస్టర్‌గా ఉన్నప్పుడు ట్రావెలర్స్ బంగళాలో కలిసి దయచేసి ఈ సిగరెట్ త్రాగడం మానివేయమని చెప్పినప్పుడు నేను దీనిని వదులుకొని బ్రతుకలేనని అన్నారు. నేను రోజుకు పది పాకెట్లు కాల్చేవాడిని మానివేయగలిగాను, మీరు కూడా మానివేయడానికి ప్రయత్నించమని చెప్పినప్పుడు మెల్లి మెల్లిగా మానడానికి ప్రయత్నిస్తానని చెప్పారు. ఆయన ఆ అలవాటును దూరం చేసుకోలేక మనకు దూరమయ్యారు. అటువంటి మంచి వ్యక్తి గురించి స్మరించుకొనే అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

10.00
ఉ॥

شری محمد امان اللہ خان :۔ جی ہنمنت راؤ صاحب کے انتقال پر چیف منسٹر صاحب نے جو تعزیتی قرارداد پیش کئے ہیں میں اس کی تائید کرتا ہوں ۔ جی ۔ ہنمنت راؤ صاحب سے مجھے دو ، تین مرتبہ ملنے کا موقع ملا ۔ وہ ایک نرم دل اور غریب لوگوں کے ساتھ ہمدردی رکھتے تھے ۔ وہ ایک اچھے انسان تھے ۔ وہ اپنی سیاسی زندگی میں بہت اتار چڑھاؤ دیکھے ۔ وہ ایک اچھے اڈمنسٹریٹر تھے ۔ وہ ایک اچھے منسٹر کی حیثیت سے اور تلگو دیشم پارٹی کے اچھے ورکر تھے ۔ ایسے اچھے آندھرا پردیش کے انسان کو ہم نے کھودیا ہے ۔ ان کے سوگوار خاندان کے غم میں ، میں اور ہماری پارٹی برابر کے شریک ہیں ۔

శ్రీ చప్పిడి వెంగయ్య (కంభం) :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, నాకు కీర్తిశేషులు హనుమంతురావు గారితో ఉన్న పరిచయంతో కొన్ని విషయాలు చెప్పదలుచుకున్నాను. ఆయన స్పెషల్ పొలిటీషియన్. అందరిమాదిరిగా కాదు. చాలా మితబాషి. వ్యక్తిగతంగా చర్చించినపుడు గాని, బహిరంగ సమావేశాలలో గానీ చాలా తక్కువగా మాట్లాడేవారు. ఇతరులు ఎక్కువగా మాట్లాడితే ఒప్పుకునేవారు కాదు. ఎక్కువ విద్యావంతులు కాకపోయినా, అన్ని శాఖలలో ఆరితేరిన వ్యక్తి. చాలా సందర్భాలలో జిల్లా అధికార్లు, ఆయనతో కూర్చొని ఏదయినా డిస్కస్ చేయాలంటే భయమేస్తుందని అనేవారు. విద్యాపరంగా గాని, వ్యవసాయంపరంగా గాని, యిరిగేషన్ గాని, భవన నిర్మాణలో గాని, అన్నింటిలో ఆయన ఆరితేరిన వారు. విపరీతమయిన లోకజ్ఞానం గల వ్యక్తి హనుమంతురావు గారు. వెంకటరెడ్డిగారు చెప్పినట్లు 1981లో మేము సమితి ప్రెసిడెంట్లం అయ్యాం. ఆయన జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కొంతకాలం వ్యవహరించారు. అకస్మాత్తుగా ఆయన రాజీనామా యిచ్చిన తరువాత నేను ఆ స్థానంలో ఉండడం జరిగింది. నేను ఛైర్మన్‌గా వున్నప్పుడు గాని, గతంలో ఛైర్మన్‌గా వున్నప్పుడు గాని ఏదయినా పనుల విషయంలో, ట్రాన్స్‌ఫర్ల విషయంలో గాని, ఉద్యోగాల విషయలో గాని ఆయన ఒక్కరోజు కూడా జోక్యం చేసుకోలేదు. అటువంటి విషయాల గురించి ఆయన మరచిపోయారు. తర్వాత యిపుడు ప్రకాశం జిల్లాల్లో ఆనాడు వున్న 17 సమితులలో గాని, ఈనాడు వున్న 56 మండలాల్లో కాని, ప్రతి మండలంలో కూడా హనుమంతురావుగారు ఛైర్మన్‌గా వున్నప్పుడు

చేసిన అభివృద్ధి కార్యక్రమాలు యివి అని అక్కడ అంటున్నారు. ఆ విధంగా పేరు సంపాదించుకున్నారు. ప్రత్యేకంగా నేనంటే ఆయనకు ఎక్కువ అభిమానం. విషయం చెప్పాలంటే. యిటీవల నాకు కొంచెం సుస్తీ చేసింది. దర్శి ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వెళ్లినపుడు, నేను అనారోగ్యంతో బాధపడుతుంటే, మీరు ఎన్నికల ప్రచారంలో తిరుగొద్దు, మీరు వెళ్లొద్దండీ అని గట్టి సలహా ఆయన నాకు యిచ్చారు. ఒక రోజు వుంచుకొని నన్ను పంపించారు. తర్వాత యిటీవల నాకు గుండెకు సంబంధించి ఒక చికిత్స జరిగింది. అది నాకు, ముఖ్యమంత్రిగారికి తప్ప వేరే వారికి ఎవ్వరికీ తెలియదు. ఒక సందర్భంలో ముఖ్యమంత్రిగారు నన్ను రెస్ట్ తీసుకోమని చెప్పారు. యిక్కడికి వచ్చిన తరువాత లాబీలో కూర్చొన్నపుడు, ఏమండీ ముఖ్యమంత్రిగారు మిమ్మల్ని రెస్ట్ తీసుకోవలసిందిగా చెప్పారు కదా, ఎందుకు యిక్కడ వున్నారని ఆయన అడిగారు. అసెంబ్లీ జరుగుతుంటే, యింటికి వెళ్లడానికి యిష్టం లేక యిక్కడ వున్నానని, కంభంలో వుంటే రెస్ట్ వుండదని, ఎన్నికలలో రెస్ట్ వుండదని, అందుకే యిక్కడ వుంటున్నానని చెప్పాను. అపుడు ఆయన మాట్లాడుతూ మీరు ఒక పని చేయిండి, కారు పంపిస్తాను, సూట్‌కేస్ తీసుకొని కదలండి. మీకు మా యింటిపైన స్పెషల్ రూము ఏర్పాటు చేయిస్తాను, భోజన వసతి కూడా వుంటుందని ఆయన చెప్పారు. యిపుడు అది అనుకుంటే చాలా బాధ కలుగుతోంది. ఆ విధంగా ఆయన నన్ను ఎక్కువగా అభిమానించి, ప్రేమించేవారు. అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ఒకరోజు ఆయన అకస్మాత్తుగా ఫోన్ చేశారు. అందరి నియోజకవర్గాల నుండి నాబార్డు, వరల్డ్ బ్యాంక్ ప్రపోజల్స్ వచ్చాయి. మరి నీ నియోజకవర్గం నుంచి ఏమీ రాలేదని అడిగారు. ఆయనకు కంప్యూటర్ వాడడం అలవాటు లేకపోయినప్పటికీ, ఏదో విధంగా కంప్యూటర్‌లో తెలుసుకొని, నా నియోజకవర్గం నుంచి ప్రపోజల్స్ రాలేదని తెలుసుకొని, మూడవరోజు వెంటనే అక్కడ మార్కాపురంలో వుండి ఎగ్జిక్యూటివ్ యింజినీర్‌ను పిలిపించుకొని, నా దగ్గర నుంచి ప్రపోజల్స్ తీసుకురమ్మని పురమాయించారు. అది అనుకుంటే యిపుడు చాలా బాధ అనిపిస్తుంది. మొదట చెప్పినట్లు ఆయన స్పెషల్ పొలిటీషియన్. పదవిని తృణప్రాయంగా భావించేవారు. మిత్రులు ఆయన ఏ విధంగా రాజీనామా చేశారో చెప్పారు. ఏది ఏమయినా ఆయన మరణం రాష్ట్రానికేగాక ప్రత్యేకంగా మా జిల్లాకు తీరని లోటు. ఆయన మరణానికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులు నా సానుభూతిని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, చాలా బాధతో విరమించకుంటున్నాను.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి) :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు గొట్టిపాటి హనుమంతురావు గారి మరణం పట్ల ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, హనుమంతురావుగారు యింత త్వరగా మరణిస్తారని ఎపుడూ అనుకోలేదు. యింత చిన్న వయసులో 53 సం॥ల వయసులో ఆయనకు ఈ విధంగా సంతాప తీర్మానం ప్రవేశపెడతారని భావించలేదు. ఆయన 16 సంవత్సరాల చిన్న వయసులోనే తండ్రిని పోగొట్టుకొని, తన నలుగురు సోదరులను ఒక స్థాయికి తీసుకువచ్చేందుకు కృషి చేశారు. ఆయన గ్రామ

పంచాయితీ స్థాయి నుంచి, సర్పంచ్‌గా పనిచేసి, తర్వాత ఎల్.ఎం.బి. ప్రెసిడెంట్‌గా, సమితి అధ్యక్షునిగా, తర్వాత జడ్.పి. ఛైర్మన్.గా, ఆ తర్వాత ఎం.ఎల్.ఏ.గా ఎన్నికయ్యారు. నేను వారితో 1983లో శాసనసభ్యుడిగా కలసి పని చేశాను. 1983లో మేము శాసనసభ్యులుగా ఎన్నికయినపుడు, ప్రకాశం జిల్లాకు సంబంధించి అభివృద్ధికి కావలసిన పనులు ఏఏ ఆఫీసుల్లో, ఏఏ అధికారి వద్ద వున్నాయో, వాటిని తెలుసుకొని సాధించుకోవడానికి ప్రకాశం జిల్లాలో గల శాసనసభ్యులందరినీ ఒక త్రాటిపైకి తీసుకువచ్చారు. ఒక పర్యాయం తాతారావుగారు ఎలక్ట్రిసిటీ బోర్డు ఛైర్మన్‌గా వున్నప్పుడు, ప్రకాశం జిల్లాకు కనీసం వెయ్యి కనెక్షన్స్ కూడా లేని పరిస్థితుల్లో (మా ప్రక్కన వున్న నెల్లూరు జిల్లాకు, మా జిల్లాకు ఒకే ఎస్.ఇ. వుండేవారు). తాతారావు గారిని గట్టిగా నిలదీసి, మా జిల్లాకు నాలుగు వేల కనెక్షన్స్ కావాలని కొట్లాడి, తాతారావు గారిని అప్పటి ముఖ్యమంత్రి గా వున్న ఎన్.టి.ఆర్ గారి దగ్గరకు ఒకసారి పిలిపించి, 4వేల కనెక్షన్స్‌ని యిమ్మీడియేట్‌గా తీసుకొనిపోవడం జరిగింది. అదేవిధంగా 1984లో నాదెండ్ల భాస్కరరావును గద్దె దించడానికి శాసనసభ్యులందరినీ ఒక త్రాటిపై తీసుకువచ్చి ఎన్టీఆర్ గారిని గద్దె ఎక్కించడంలో ఆయన చేసిన కృషి మరువరానిది. పదవుల్లో మూర్తీభవించిన వ్యక్తి ఆయన. అతి చిన్న విషయాన్ని కూడా నునిశితంగా విశ్లేషించి
10.10 కార్యసాధకుడిగా తగినటువంటి వ్యక్తి ఆయన. అలాంటి వ్యక్తి మన మధ్య
ఉ॥ లేకపోవడం చాలా విచారించదగ్గ విషయం. ఆయన మరణం ప్రకాశం జిల్లాకే కాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే తీరని లోటు. గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి మంత్రివర్గంలో ఒక మణిపూసగా వెలిగిన వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా విచారించదగ్గ విషయం. మీకు తెలుసు. ఇటీవల అక్టోబరు 19, 20 తేదీలలో ప్రకాశం జిల్లాలోని కనిగిరి, కందుకూరు నియోజకవర్గాలలో భారీ వర్షాలవల్ల కనీవినీ ఎరుగని రీతిలో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవించింది. మేము 20వ తేదీన మోపాదు రిజర్వాయరును చూడడానికి వెళ్లాం. అక్కడ కొత్తపల్లి గ్రామంలో ఒక స్పాట్‌లో 70 శవాలు ఉన్నాయని తెలిసిన తరువాత ఆ విషయాన్ని జిల్లా అధికారులకు, రెవెన్యూ అధికారులకు తెలియజేసినా స్పందించలేదు. ఆ పరిస్థితులలో 20వ తేదీన రాత్రి 12 గంటలకు లక్కీగా ఫోన్లు కనికరిస్తే కనిగిరి నుంచి ఒంగోలులో వున్న ఆయను కాంటాక్ట్ చేస్తే నేను ఇమిడియేట్‌గా వస్తున్నాను. అక్కడ డెడ్ బాడీస్ ఉన్న విషయం నిజమా కాదా చెప్పాలని నన్ను అడగడం జరిగింది. వెంటనే వారు తెల్లవారు జామున 3 గంటలకు కనిగిరి రావడం, మేము 4 గంటలకు బయలుదేరి 6 గంటలకల్లా స్పాట్‌కు చేరుకోవడం జరిగింది. అక్కడ 178 మంది చనిపోయిన దృశ్యం ఆయనను కలచివేసింది. అలాంటి దశలో ఆయన తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా ఒక యాంటిబయాటిక్ ఇంజక్షన్ తీసుకుని రావడం జరిగింది. మేమంతా కేవలం ఒక ట్రాక్టర్ ఇంజన్‌మీద బయలుదేరాం. అది తిరగబడిపోయే ప్రమాదం వున్నప్పటికీ డ్రైవర్‌ను ఎంకరేజ్‌చేసి మొత్తానికి ఆ విలేజ్‌కి చేరుకొని ఇమిడియట్‌గా అన్ని వర్గాల వారిని పిలిపించి మృతుల పేర్లు ఎనౌన్స్ చేయించి, ముఖ్యమంత్రిగారిని కాంటాక్ట్ చేసి వారు 23వ తేదీన అక్కడకి వచ్చే విధంగా ఒప్పించి చనిపోయిన వ్యక్తుల

కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఇప్పించడానికిగాని, అదే విధంగా 375 మంది గృహ నిర్మాణాలకు గాను 54 వేల రూ.ల చొప్పున ఇప్పించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిది. కందుకూరు, కనిగిరి ప్రాంతాల ప్రజలను ఆదుకొనేందుకు తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా రెండు రోజుల పాటు అయున పడ్డ శ్రమ ప్రజలు మరచిపోలేరు. అక్టోబరు మాసంలో వచ్చిన వరదల సందర్భంగా రాళ్లపాడు రిజర్వాయరు మొత్తం తెగిపోతే రింగ్‌బండ్స్ వేయించి యుద్ధ ప్రాతిపదిక మీద పనులు చేయించి 10 వేల ఎకరాలకు నీరు పారించి రైతుల పంటలు పండించే విధంగా ఆయన కృషి చేశారు. పోయిన సంవత్సరం మే, నెలలో సాగర్ రైట్ కెనాల్ క్రింద పంటలు ఎండిపోయే దశలో నీరు అందించడానికి ఆయన చేసిన కృషి మరువలేనిది. అదే విధంగా ముఖ్యమంత్రిగారు ఆయనకు మంత్రిగా బాధ్యతలు అప్పగించిన తరువాత ఏ నియోజకవర్గం వ్యవహారాలలో ఇంటర్‌ఫియర్ కాకుండా, ఎక్కడా సమస్యలు రాకుండా ప్రకాశం జిల్లాలోని శాసనసభ్యులందరినీ సమైక్యంగా వుంచి ఆయన వ్యవహరించిన తీరు చూస్తే ఇప్పుడు మా అందరికీ కుటుంబంలో పెద్దన్నయ్యను పోగొట్టుకున్న బాధ కలుగుతోంది. మా బాధ ఎవరూ తీర్చలేనిది. ఆయన ప్రజానాయకుడు, అపారమైన అనుభవం గల వ్యక్తిగా పంచాయతీరాజ్‌కు సంబంధించిన డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌లోగాని, నీటిపారుదలకు సంబంధించి సప్లిమెంటరీ స్కీమ్స్ వుండాలని కృషి చేశారు. 1983-84లో ఆయన ఎన్.టి. రామారావు గారిని ఒప్పించి సప్లిమెంటరీ స్కీమ్స్‌ను చేపట్టేందుకు కృషి చేశారు. అలాంటి వ్యక్తి మరణించినందుకు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, పెద్దలు, గౌరవనీయులు హనుమంతురావు గారి మృతి పట్ల గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ కేవలం 53 ఏళ్ల వయస్సులోనే హనుమంతురావుగారు మరణించడం దురదృష్టకరం. మనందరికీ బాధ కలిగించే విషయమని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా మొన్న జరిగిన దర్శి ఉప ఎన్నికల సందర్భంలో వారితో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది. వారు మంచి స్నేహశీలి, పట్టుదల కలిగిన వ్యక్తి. కార్యదీక్షాపరాయణుడు. ఆయన ఊపిరాడని దశకు పోతారన్న ప్రమాద పరిస్థితి వున్న దశలో సైతం ఆక్సిజన్ సిలెండర్‌ను కార్లో ఉంచుకొని గ్రామాలలో తిరిగిన పరిస్థితిని ఈ రోజు తలచుకొంటే ఎంతో బాధ కలుగుతుందని మనవి చేస్తున్నాను. వారు 5.3.97న నిమ్స్‌లో చేరడం జరిగింది. గతంలో వారు 3,4 సార్లు నిమ్స్‌లో వైద్యం చేయించుకొన్నారు. ఎప్పుడూ మందులు బాగా పనిచేసేవి, వారికి వెంటనే రిలీఫ్ లభించేది. ఏదైనా ప్రాబ్లమ్స్ వచ్చినప్పుడు రెండు రోజులలో జనరల్ వార్డ్‌లో ఉండి వైద్యం చేయించుకొని డిస్చార్జ్ అయ్యేవారు. కాని దురదృష్టవశాత్తూ వారిని 5వ తారీఖున ఉదయం చేరిస్తే ఎన్ని మందులు వాడినా పనిచేయకపోవడం వల్ల అదే రోజు రాత్రి వారిని ఇంక్యుబేటివ్ కేర్ యూనిట్‌లో చేర్పించడం, వెంటనే వెంటిలేటర్స్ కూడా పెట్టడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రిగారు పలుసార్లు హాస్పిటల్‌కు వచ్చి హనుమంతురావుగారిని

చూడడమే కాకుండా వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు నానుంచి తెలుసుకొంటూ వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు దేశంలోగాని, విదేశాలలో గాని లభ్యంగా వున్న వైద్య సదుపాయాలను ఏ మేరకు అవసరమైనా ఉపయోగించుకోవాలని నాతో చెప్పారని మనవి చేస్తున్నాను. తరువాత 7వ తారీఖున న్యూయార్క్‌లో క్రిటికల్ కేర్ యూనిట్‌లో వుండే పల్మనాలజిస్ట్ డాక్టర్ జయంత్ కుమార్ వస్తే వారికి కూడా చూపించడం జరిగింది. అలాగే నిమ్స్‌లో డాక్టర్ అరోరా, డాక్టర్ గులారీ వంటి పల్మనాలజిస్టులు, క్రిటికల్ కేర్ యూనిట్‌లో పనిచేసేవారిని పిలిపించి చూపించారు. వారు కొంత ట్రీట్‌మెంట్‌ను మాడిఫై చేయడం జరిగింది. వారు చెప్పిన ప్రకారం ఫాలో కావడం జరిగింది. 9వ తారీఖునాడు వీరంతా వచ్చి చూసిపోయిన తరువాత వాడిన మందుల వల్ల అంత రెస్పాన్స్ లేకపోతే బొంబాయి నుండి డాక్టర్ జైన్ అనే స్పెషలిస్టును పిలిపించడం జరిగింది. అయినా ప్రయోజనం లేకపోయింది. కొరనరీ ఫెయిల్యూర్ కూడా జరిగింది. బెడ్‌సైడ్‌లో వారికి డయాలసిస్ చేయడం జరిగింది. లివర్ ఫెయిల్యూర్, కార్డియాక్ ఫెయిల్యూర్ - ఇలా మల్టి ఆర్గన్స్ ఫెయిల్యూర్ వల్ల ఎన్ని చర్యలు తీసుకొన్నా, ఎన్ని మెడిసిన్స్ ఉపయోగించినా ప్రయోజనం లేకపోయింది. ట్రీట్‌మెంట్‌కు ఎంత డబ్బు అవసరమైనా ముఖ్యమంత్రిగారు వెంటనే జి.ఓలు ఇష్యూ చేసినా వారిని మేము దక్కించుకోలేపోయాం. 22 తారీఖు ఉదయం 7.30 నిమిషాలకు కార్డియక్ అరెస్ట్ జరిగింది. ఎంత ప్రయత్నించినా రివైవ్ కాలేదు. వారి మరణం రాష్ట్రానికే కాకుండా మనందరికి తీరని లోటని మనవి చేస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

10.20 ఉ॥ శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల) :- అధ్యక్షా, కీ.శే. గొట్టిపాటి హనుమంతురావు గారి మృతిపట్ల ప్రగాఢమైన సానుభూతిని తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. గొట్టిపాటి హనుమంతురావు గారి మృతితో యీ రాష్ట్రం ఒక ప్రజానాయకుణ్ణి కోల్పోయింది. రాజకీయంగా ఏ పదవిని అధిష్ఠించినా, వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు అధ్యక్షునిగా గాని, పంచాయతి సమితి అధ్యక్షునిగా గాని, జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా గాని, శాసనసభ్యునిగా, మంత్రివర్గ సభ్యులుగా ఏ పదవినధిష్ఠించినా గాని ఆ పదవికి సంపూర్ణమైన న్యాయం చేయడమే కాదు; వారు ఏనాడు కూడా పదవిని కోరుకోలేదు; పదవే ఆయనను వరించింది. కాబట్టి, వారు పదవి కొరకు పని చేయడం అనేది ఎన్నడూ జరగలేదు. ప్రజాజీవితంలో రాజకీయంగా వారు అలుపు ఎరుగని ఒక యోధానుయోధుడుగా పేరు గాంచారు. వారు నాకు తెలిసినంతవరకు 1983 నుంచి శాసనసభకాలంలో వారూ, నేను ఎంతో కాలం కలిసి పని చేయడం జరిగింది. ఆనాటి నుంచి యీనాటి వరకూ నాకు తెలిసినంతవరకూ, ఆయన రాజకీయంగా పోరాటం చేయడమే గాని, రాజకీయంగా విశ్రాంతి ఎరుగని వారు. రాజకీయ కక్షలకు వారి కుమారుడు బలి అయినప్పుడు కూడా గుండె నిబ్బరంతో వుండి ప్రజాజీవితానికి న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తుండేవారు. అటువంటి వారు యీ శాసనసభ సమావేశాలు

ముగిసే కాలంలో మన మధ్యలో వుండి మృతి చెందారంటే తీవ్రంగా విచారించదగ్గ విషయం. ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి కలగాలని, శోకార్తులైన కుటుంబ సభ్యులకు తీవ్రమైన సంతాపాన్ని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. ఆంజనేయులు (కొండపి) :- అధ్యక్షా, కీ.శే. గొట్టిపాటి హనుమంతురావు గారి మృతిపట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. హనుమంతురావుగారు మా జిల్లాలో ఒక నీతినిజాయితీగల వ్యక్తి. మొదట, 1983లో ఆయన మేమూ కలిసి తిరిగాము. అప్పటి నుంచి కూడా జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా వున్నా- ఎం.ఎల్.ఏ.గా రాజీనామా చేసి జిల్లాపరిషత్తుకు ఛైర్మన్‌గా వున్నప్పుడు ఎప్పుడూ కలిసిమెలిసి తిరిగేవారము. ముఖ్యంగా నాదెళ్ల భాస్కరరావు గారు ముఖ్యమంత్రి అయినప్పుడు నెల రోజులు పట్టుదలగా వారిని ఢిల్లీలో దాచి, పట్టుదలతో చేసిన కృషి మరచిపోలేని విషయం. యీనాడు, 1994లో మంత్రిగా అయిన తరువాత, మన రాళ్లపాడు ప్రాజెక్టు విషయంలో జిల్లా డెవలప్‌మెంట్‌లో ఎన్నో రకాలుగా కృషి చేశారు. ముఖ్యంగా మొన్న సైక్లోన్‌లో మరణించిన వారి దగ్గరకి పోయిన వ్యక్తి ఎనలేని సేవ చేసిన వ్యక్తి. ఈనాడు ఆయన మరణం మన జిల్లాకు తీరని లోటుయని భావిస్తున్నాను. ఆయన పదవి కోసం ఆశపడే వ్యక్తి కాదు. జిల్లా పరిషత్ ఛైర్మన్‌కు రాజీనామా వ్రాసి బయటకు వెళ్లిపోయారు. మా జిల్లాలో ఎంతో శ్రద్ధ తీసుకుని హైస్కూల్సును ఏర్పాటు చేశారు; ఎన్నో రకాలుగా ఆదర్శంగా చేసిన వ్యక్తి. మన గవర్నమెంటులో కూడా సివిల్ సప్లయిస్ మినిస్టరుగా వున్నారు. పంజాబులో ఎక్కువ రేట్లు ఇస్తున్నారు - మనకు తక్కువ రేట్లు ఇస్తున్నారని చెప్పారు. మనకు 140 కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం నష్టం వస్తున్నది అన్నారు. ఆయన ఒక ప్రతిపాదన చేసి ముఖ్యమంత్రిగారికి చెప్పిన వ్యక్తి. ముఖ్యంగా యీనాడు జిల్లాలో కూడా రెవ్యూ చేసేటటువంటి ఆఫీసర్సు రెవ్యూ సందర్భంలో భయపడేవారు. అటువంటి వ్యక్తి పోవడం మా జిల్లాకు తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియచేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఇ. హరిబాబు (ఒంగోలు) :- అధ్యక్షా, గురుతుల్యులు, పితృసమానులు అయినా శ్రీ గొట్టిపాటి హనుమంతురావు యీ నెల 4వ తేదీన నిమ్స్ హాస్పిటల్‌లో చేరారు. దాదాపు 18 రోజుల తరువాత ఎంతో పోరాడి, అలసిసొలసి మృతిచెంది, సుదీర్ఘ నిద్రకోసం స్వర్గస్థులయ్యారు. గొట్టిపాటి హనుమంతురావు గారు లేని లోటు రాష్ట్రానికి తీరని లోటు. నాకు కూడా తీరని లోటు. ముఖ్యంగా, చంద్రబాబు నాయుడు గారి క్యాబినెట్‌లో అతి సమర్థవంతమైన మినిష్టరు. మచ్చలేని మినిష్టరు. అలాంటి మినిష్టరును కోల్పోవడం నిజంగా చంద్రబాబు నాయుడు గారి కెబినెట్‌కు ఒక లోటు, తీర్చలేని లోటు. అట్లాగే, ప్రకాశం జిల్లా ఇంతవరకు మనస్పర్థలు లేకుండా ఎం.ఎల్.ఏ.లను అందరినీ ఏకతాటిపై నడుపుతూ చాలా అభివృద్ధి పథంలో నడుపుతున్న ఆయన లేని లోటు మా జిల్లాకు తీరని లోటు. ముఖ్యంగా వ్యక్తిగతంగా నాకు అయితే చాలా తీరని లోటు. ఆయన నన్ను ఒక కుమారునిగా చూసేవాడు. చాలా అభిమానించేవాడు. ఆయన ద్వారా ఎన్నో పనులు

చేయించుకోవాలని అనుకున్నాను కాని పోయాడు. అధ్యక్షా, యీ సందర్భంగా నా సంతాపాన్ని తెలియపరచేందుకు పర్మిషన్ యిచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలియచేస్తూ ఆయన గురించి వ్యక్తిత్వాన్నిగురించి రెండు ముక్కలు తెలియపరచాలనే ఉద్దేశ్యంతో ఉన్నాను. సభలో వున్న శాసనసభ్యులకు తెలుసు. ఆయన అంతరంగంలోకి తొంగి చూస్తే మేము మాకు తెలిసిన విషయాలు కొన్ని, ఆయన వ్యక్తిత్వాన్ని గురించి రెండు ముక్కలు చెప్పాలని నా తాపత్రయం. ఆయన వ్యక్తిత్వం సామాన్యమైంది కాదు. రేర్ పర్సన్ - యస్. చాలా అరుదైన వ్యక్తి. ఏ మాత్రం కళంకములేని రాజకీయ నాయకుడు. ఆయన దగ్గర ఎప్పుడూ కూడా లౌక్యం అనేది చూడగలం. ఈ రోజుల్లో లౌక్యం అనేది లేదు. ఎవరు అయినా, ప్రజలు ఏదైనా రిప్రజెంటేషన్ చేసుకోవడానికి వస్తే, వారు చెప్పింది ఊ కొట్టి, యస్ అని చెప్పినటువంటి స్వభావం కాదు. చెప్పింది విని, వారు చేసే తప్పులను కూడా సరిదిద్ది మీరు తప్పులు చేస్తున్నారు, సరిదిద్దుకోవాలని చెప్పి, పని చేసే స్వభావం కలిగినటువంటి గొప్ప వ్యక్తి ఆయన. ఒకరకంగా చెప్పాలంటే, రారాజులా వెలిగాడు. ఆయనకు ఎవరూ నచ్చరు. ఆయనకు నచ్చాలంటే ఎన్నో క్వాలిటీస్ వున్న వ్యక్తి అయితేనే నచ్చుతాడు. మామూలు వ్యక్తులు ఆయనకు నచ్చేవారు కాదు. ఆయనకు నచ్చిన నాయకులు ఇద్దరే ఇద్దరు. వారు ఒకరు ఎన్.టి. రామారావు గారు, రెండవ వారు ఎన్. చంద్రబాబునాయుడుగారు. నాకు అప్పుడప్పుడు రాత్రి పూట 10 - 11 గంటలప్పుడు కూర్చున్నప్పుడు మాటలు చెపుతుండేవారు. వీరిద్దరిని నాయకులుగా ఎక్సెప్ట్ చేశారు తప్ప ఇంకెవ్వరిని యాక్సెప్ట్ చేయలేదు. అటువంటి గొప్ప వ్యక్తి యీ రోజు మన మధ్య లేదు. నిజంగా, ఒకసారి ఆయన గురించి ఆలోచిస్తే ఆత్మసాక్షికి భిన్నంగా అతను ఏ రోజు కూడా మనుగడ సాగించలేదు. ఆయన చేసిన ప్రతి పదవిలో రెండు సంవత్సరాలు మాత్రమే చేయడం జరిగింది.
10.30 హరిబాబూ, ఈ మినిస్ట్రీలో 5 సంవత్సరాలూ నేను ఉండాలని కోరుకుంటున్నాను,
ఉ॥ నాకు చాలా నచ్చింది అనేవారు. కానీ పూర్తికాలం ఉండాలని అనుకున్నా, ఉండలేని పరిస్థితి వచ్చింది. పదవులు ఒకటి, రెండు సంవత్సరాలు చేసినా, క్వాలిటీగా చేసి ముగించారు. అదే విధంగా ఆయన జీవితాన్ని కూడా 53 సంవత్సరాలకే పరిమితం చేసుకుని, ఒక రకమైన క్వాలిటీలైఫ్‌ను గడిపారు. కాకిలాగా కలకాలం బ్రతికే కన్నా, హంసలాగా ఆరు నెలలు బ్రతికితే చాలు అన్నట్లు, చాలా చక్కగా, ఉన్నంత వరకూ జీవించి, క్వాలిటీ లైఫ్‌ను గడిపి, మచ్చలేకుండా పోయిన నాయకుడు. వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను. నేను ముఖ్యమంత్రి గారికి చెప్పేది ఒకటే. ఆయన లేని లోటును మా జిల్లాకు పూర్తి చేసే బాధ్యత ముఖ్యమంత్రి గారి మీద ఉంది. ఆయన అనేవారు. నేను చెబుతూ ఉండేవారిని, మంత్రిగారూ మీ వల్ల మాకు లిఫ్ట్ ఇరిగేషన్స్ రావాలి అని చాలా సార్లు ఆయనను తీసుకెళ్లి మీటింగ్ పెట్టాము. ఆయన ప్రామిస్ చేసారు. హరిబాబూ ఇబ్బందేం లేదు. నా టైంలో గుండ్లకమ్మ లిఫ్ట్ ఇరిగేషన్ చేయిస్తాను అని అనేక సందర్భాల్లో చెప్పారు. ఆ మహానుభావుడు ఇప్పుడు లేరు. ఆయన లేని లోటు మా జిల్లాకు భర్తీ చెయ్యాలి. ఆయన కుటుంబానికి, ఆయన బంధువులకు సానుభూతిని తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను,

శాసనసభ్యులు, పౌరసరఫరాల శాఖ మంత్రి
శ్రీ గొట్టిపాటి హనుమంతురావు మృతిపట్ల

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :- అధ్యక్షా, గొట్టిపాటి హనుమంతురావు గారి మరణం పట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, ఈ సందర్భంలో కొన్ని మాటలు చెబుతాను. జాతస్య మరణం ధృవం అని పుట్టిన ప్రతివారూ చావక తప్పదు. చనిపోయిన వారిలో కొందరు చరిత్రహీనులుగా, కొందరు చరిత్రకారులుగా ఉంటారు. అందులో గొట్టిపాటి హనుమంతరావు గారు చరిత్రను నెలకొల్పిన వ్యక్తి. ఆ ప్రాంతంలో మా పార్టీ ప్రోగ్రామ్స్‌కి వెళ్లిన సందర్భంలో, వ్యవసాయ కార్మికుల ఉద్యమానికి సంబంధించిన ఒక మీటింగ్‌లో పాల్గొని, వారిని కలుసుకోవడం జరిగింది. ఆ సందర్భంలో నాతో వారు మాట్లాడుతూ రాజకీయాలలో ఉన్నటువంటి నైతిక విలువల గురించి, రాజకీయంగా గల అవగాహన చెబుతూ, చర్చిస్తూ " మీ పార్టీ చాలా కేడర్ గలది, సిద్ధాంతాలు గల పార్టీ, మీ పార్టీలో పేదలు ఎదిగే ఆస్కారం ఉంది దానిని నమ్మి, మీరు పనిచేస్తారు. మీ లాగా మేము కూడా ఆ కోవకి చెందాలని ఆలోచిస్తున్నాము కాని అనేక ఇబ్బందులు ఉన్నాయి". అని చెబుతూ నాతో మాట్లాడి, చాలా సంతోషపడ్డారు. ఆ సందర్భంలో నేను గమనించిన దాని ప్రకారం, ఇక్కడ సభ్యులు చెప్పేది వింటూ ఉంటే, వారి నుంచి నేర్చుకున్న ఒకటి, రెండు విషయాలు తప్పకుండా రాజకీయవాది అయిన ప్రతివారూ గమనించాలి. తెలుసుకోవాలి. ముందుకు నడవడానికి ప్రయత్నించాలి. జాతి కోసం మనం నిజంగా జాతి విలువలను పెంచి పోషించేడానికి, మానవతా విలువలను కాపాడడానికి గాను అక్రమాలకు ప్రతి మనిషి దూరంగా ఉండాలి. విలువలను కాపాడాలి అని ఆయన మరణంతో, రాజకీయ చరిత్రలో గుణపాఠం నేర్చుకోవాలి. నాకు తెలిసి, ఒక్క రోజుకూడా - నేను 17 సంవత్సరాలనుంచి ఎమ్.ఎల్.ఎ.గా ఉన్నాను. వారికి గల రాజకీయ చరిత్రను, అనుభవాన్ని, ఇమిడించుకుని, రాజకీయ విలువలను పెంచుకుని, పోషించి, ఆయన లాగా మనం ముందుకు సాగాలని, దాని కోసం ప్రతి వారూ ఆయన నుంచి, ఆయన చరిత్ర నుంచి పాఠం నేర్చుకుని, ముందుకు పోవాలని అంటూ అంత ఆదర్శప్రాయంగా వారు ఉన్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదని చెబుతున్నాను. వారి మరణం మన రాష్ట్రానికే చాలా లోటు. వారి కుటుంబం నష్టపోయింది. వారి కుటుంబానికి మా పార్టీ తరుపున ప్రత్యేకంగా సానుభూతి వ్యక్తం చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఇ. సీతారావమ్మ (కూచినపూడి) :- అధ్యక్షా, గొట్టిపాటి హనుమంతురావు గారి మృతి పట్ల ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను సమర్థిస్తున్నాను. వారు ప్రకాశం జిల్లా మంత్రిగారు అయినప్పటికీ - ఇంతకు ముందు గుంటూరు, ప్రకాశం జిల్లాలు కలిసి ఉండగా, వారి సేవల గురించి వింటూ ఉండేవారము. వారు అనేక రంగాలలో గ్రామీణ ప్రాంతాలలో పెరిగి, చివరకు రాష్ట్రస్థాయి వరకూ ఎదిగి, మంత్రి అయ్యారు అంటే, వారి నీతి నిజాయితీలు, ప్రజాసేవే వారు మంత్రిగా ఎదగడానికి కారణభూతం అయిందని చెబుతున్నాను. నేను వారి మంత్రివర్గంలో కూడా పని చేశాను. వారు చాలా తక్కువ మాట్లాడి, ఎక్కువగా పని చేస్తుండేవారు. వారు మాట్లాడే మాటలు చాలా మృదువుగా ఉంటాయి. ఆ మాటలు ఆణిముత్యాల వంటివి. రాజకీయ పరిజ్ఞానం కల వారు కనుక రాజకీయం అంటే ఏమిటి

అనే దాని మీద మాట్లాడేవారు. వారు బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గంలో పనిచేసినప్పుడు, నేను కూడా పనిచేశాను. ప్రతి నాలుగు రోజులకు ఒకసారి వారు ఫోన్‌లో నాతో మాట్లాడి, నియోజకవర్గ పరిస్థితులను గురించి అక్కడ గల రాజకీయ పరిస్థితులను గురించి అవగాహన ఏ విధంగా ఉందనేది తెలుసుకునేవారు. తల్లిగా, మాతృమూర్తిగా నాతో మాట్లాడుతూ 'అమ్మా' అని పిలిచి మాట్లాడేవారు. అటువంటి వ్యక్తి మరి దొరకరు అనుకుంటాను. అటువంటి వ్యక్తి తెలుగుదేశం పార్టీలో లేకపోవడం పార్టీకే దురదృష్టంగా భావిస్తున్నాను. వారు సివిల్ సప్లయిస్ మంత్రిగా రాష్ట్రానికి ఎంతో సేవ చేశారు. వారు లేకపోవడం రాష్ట్రానికి తీరని లోటు అని మనవి చేస్తున్నాను. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

## సంతాప ప్రతిపాదన

మిస్టర్ స్పీకర్ :- ఆంధ్రప్రదేశ్ శాసనసభా సభ్యులు శ్రీ గొట్టిపాటి హనుమంతురావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులయిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ గొట్టిపాటి హనుమంతురావు గారు 1983 మరియు 1994 సంవత్సరాలలో జరిగిన సాధారణ ఎన్నికలలో ప్రకాశం జిల్లాలోని మార్టూరు నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికైనారు. వీరు 1974-76 సంవత్సరాలలో మార్టూరు వ్యవసాయాభివృద్ధి బ్యాంకు ఛైర్మన్‌గా, 1981-83 సంవత్సరాలలో సంతమాగులూరు సమితి అధ్యక్షులుగా, 1984-85 సంవత్సరాలలో ప్రకాశం జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులుగా మరియు అక్టోబర్, 1995 నుండి కేబినెట్ మంత్రిగా ఉన్నారు.

శ్రీ గొట్టిపాటి హనుమంతురావు గారు కొద్ది కాలంగా అస్వస్థులుగా ఉంటూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, 1997 మార్చి 22వ తేదీన మరణించారు. వీరి వయస్సు 53 సంవత్సరాలు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది)

మిస్టర్ స్పీకర్ :- సభ రేపు ఉదయం గం. 9.00 వరకూ వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి బుధవారం (26.3.1997) ఉదయం గం. 9.00లకు సమావేశమగుటకు గాను ఉదయం గం. 10.37 నిమిషములకు వాయిదా పడినది)

—★—★—★—

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."